మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
బుధవారం | 19 | ఆగస్టు | 2026 | పేజీలు: 11

## పనుల నాణ్యతలో రాజీ లేదు



3 లో



# పి.ఎం.రాహత్ పథకంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

పి.మీరాహుస్సేన్ ఖాన్

- ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత చికిత్స
- ప్రమాదం జరిగిన గంటలోపు ఆసుపత్రికి చేర్చిన వారికి 'గుడ్ సమారిటన్'గా రూ.25,000 ప్రోత్సాహకం
- గుడ్ సమారిటన్లకు న్యాయపరమైన ఇబ్బందులు ఉండవు - బాధితుడిని ఆసుపత్రిలో చేర్చి వెళ్లిపోవచ్చు
- జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను మరింత తగ్గించేందుకు సమన్వయంతో చర్యలు
- బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలి
- నడిచివెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు
- రహదారి భద్రతపై విస్తృత అవగాహన అవసరం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.రాజశేఖర్ బాబు

4 లో



-విజయవాడ, మనంబ్యూరో



## పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ తప్పనిసరి

5 లో

- 5-7, 15-17 ఏళ్ల వయస్సు పిల్లలకు సెప్టెంబర్ 30 వరకు ఉచితంగా బయోమెట్రిక్ అప్డేషన్
- ఆధార్ అప్డేషన్ లేకపోతే భవిష్యత్తులో సేవలు పొందడంలో ఇబ్బందులు
- జిల్లాలో ఆధార్ సేవలను మరింత చేరువగా, సులభంగా అందించేందుకు చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

## ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వండి

- పీఎండీఎస్ విధానంతో పంటలకు స్థిరత్వం
- ఎల్‌నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోండి
- ప్రకృతి వ్యవసాయం అన్నదాతలకు వరం
- పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



6 లో

# మునేరు ఆయకట్ట ఆధునికరణకు నిధులు మంజూరు చేయండి

**▸ శాసనసభలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్**

జగ్గయ్యపేట ఆగస్టు 17 మనం న్యూస్ :వేలాది ఎకరాలకు సాగునీరు అందితే 26 గ్రామాల రైతులకు మేలు జరిగేలా మున్నేరు డాం ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీలో శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం శాసనసభ లో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం పరిధిలోని పోలంపల్లి ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలో చేసిన తప్పిదాల వలన సరైన డిజైన్ లేకుండా నిర్మించబడిందని, దాని ఫలితంగా ఆ ప్రాజెక్టు కింద ఉన్న 26 గ్రామాల రైతులకు సాగునీరు సక్రమంగా అందక ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు పడుతున్న ఈ కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ ప్రాజెక్టు డిజైన్ను సమూలంగా మార్పు చేసి, సంబంధిత అన్ని శాఖల ద్వారా అవసరమైన సాంకేతిక అనుమతులను పొందడం జరిగిందని, ప్రస్తుతం నిధులు విడుదల చేయడం ఒక్కటే మిగిలి ఉందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వివరించారు.



ఇటీవల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ద్వారా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని అందరి శాసన సభ్యులతో సమావేశమై, ఆయా నియోజకవర్గాల్లోని ఫైనాన్స్, నాన్-ఫైనాన్స్ సమస్యలపై సమగ్రంగా చర్చించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను గుర్తించాలని కోరిన సందర్భంగా, పోలంపల్లి ప్రాజెక్టు జగ్గయ్యపేట నియోజకవర్గంలోని రైతులకు అత్యంత కీలకమైనదని, దీనికి తక్షణమే నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని శాసన సభ్యులు స్పష్టం చేశారు. రైతుల దీర్ఘకాలిక సమస్యను దృష్టిలో ఉంచుకుని, పోలంపల్లి ప్రాజెక్టుకు తక్షణమే నిధులు కేటాయించి, ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అసెంబ్లీ సభ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని మరోసారి కోరారు.

# శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానానికి వెండి పంచపాత్ర వితరణ



జగ్గయ్యపేట: ఆగస్టు 18 మనం న్యూస్:స్థానిక శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు - శ్రీదేవి దంపతులు స్వామివారి నిత్య కైంకర్యాల నిమిత్తం 193 గ్రాముల వెండి పంచపాత్రను దేవాలయానికి వితరణగా సమర్పించారు. ఈ వెండి పంచపాత్రను దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాసాచార్యుల వారికి దంపతులు సభక్తికంగా అందజేశారు. వితరణ సమర్పించిన అనంతరం, అర్చకులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు - శ్రీదేవి దంపతులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో అల్లి రవిచంద్ర , రాయపూడి వెంకటేశ్వర రావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# భారత మార్కెట్లోకి రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 350 గూర్ఖా ఎడిషన్



గాంధీనగర్ ఆగస్టు 18 మనం న్యూస్: గూర్ఖా రెజిమెంట్ వీరత్వం, ధైర్యం, క్రమశిక్షణ, దృఢత్వానికి నివాళిగా రాయల్ ఎన్ఫీల్ 'క్లాసిక్ 350 గూర్ఖా ఎడిషన్'ను భారత మార్కెట్లో విడుదల చేసింది. ప్రత్యేకమైన 'గూర్ఖా గ్రీన్' రంగుతో రూపొందించిన ఈ మోటార్సైక్లు ప్రసిద్ధ 'క్రాస్డ్ ఖుక్రీస్' చిహ్నాన్ని పొందుపరిచారు. క్లాసిక్ 350కు ఉన్న ప్రత్యేక డిజైన్, నిటారుగా కూర్చునే రైడింగ్ పొజిషన్, జె-సిరీస్ ఇంజిన్ను ఇందులో కొనసాగించారు. రోజువారీ రైడింగ్లో సౌలభ్యం కోసం అసిస్ట్ అండ్ స్లిప్పర్ క్లచ్, టైప్-సి యూఎస్బీ ఫాస్ట్ ఛార్జింగ్ పోర్టును అందించారు. న్యూఢిల్లీలో ఎక్స్-షోరూమ్ ధర రూ.2,10,684గా నిర్ణయించారు. బుకింగ్లు మంగళవారం నుంచే ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాయల్ ఎన్ఫీల్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యాద్వీందర్ సింగ్ గులేరియా మాట్లాడుతూ, గూర్ఖా రెజిమెంట్ అసాధారణ సైనిక వారసత్వానికి ఈ ఎడిషన్ నివాళి అని తెలిపారు. గూర్ఖా బ్రిగేడ్ ప్రెసిడెంట్ లెఫ్టినెంట్ జనరల్ సంజీవ్ చౌహాన్ మాట్లాడుతూ, గూర్ఖా సైనికుల ధైర్యం, క్రమశిక్షణ, గౌరవ విలువలను గుర్తించడం గర్వకారణమన్నారు. మోటార్సైకిల్తో పాటు గూర్ఖా స్ఫూర్తితో ప్రత్యేక దుస్తులు, హెల్మెట్లు, బూట్లు, హెడ్గేర్, లైఫ్స్టైల్ ఉత్పత్తులతో 'గూర్ఖా కలెక్షన్'ను కూడా సంస్థ పరిచయం చేసింది.

# సైబర్ మోసాల వలలో పడొద్దు.ఒక్క క్లిక్ జీవితాన్ని మార్చొచ్చు!

**▸ రూరల్ డీ సీ పీ బి. లక్ష్మీనారాయణ ఐపీఎస్**

**▸ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర**

**▸ జగ్గయ్యపేటలోని విశ్వభారతి డిగ్రీ కళాశాల, మాండవ ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ క్రైం అవగాహనా సదస్సులు**



జగ్గయ్యపేట: ఆగస్టు 17 మనం న్యూస్: మీ ఫోన్ మీ చేతిలో ఉంది.. కానీ మీ ఫోన్లోని సమాచారం ఎవరి చేతిలో ఉంది? - నేటి



డిజిటల్ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన ప్రశ్న ఇది. ఒక్క క్లిక్.. ఒక్క ఓటిపి. ఒక్క లింక్ - చాలు. ఖాతాలోని డబ్బు మాయమవ్వడానికి కొన్నిసార్లు నిమిషాలు కూడా పట్టడం లేదని పోలీసు అధికారులు హెచ్చరించారు. జగ్గయ్యపేటలోని జే ఆర్ సి -విశ్వభారతి డిగ్రీ కళాశాల మరియు మాండవ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సైబర్ క్రైమ్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచడంతో పాటు, సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమాలకు ఎన్టీఆర్ జిల్లా రూరల్ డిసిపి బి. లక్ష్మీనారాయణ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల తీరుపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికతను సైబర్ నేరగాళ్లు ఏ విధంగా తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారో, ప్రజలను నమ్మించి వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, డబ్బును ఎలా కాజేస్తున్నారో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవ సంఘటనలను ఉదాహరణలుగా వివరిస్తూ అవగాహన కల్పించారు.

### నమ్మకం కాదు.. నిర్ధారణ ముఖ్యం

ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులను అనుసరిస్తున్న నేపథ్యంలో అప్రమత్తతే ప్రధాన రక్షణ అని అధికారులు సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు ఓటిపిలు చెప్పడం, బ్యాంకు వివరాలు, పిన్ లు, పాస్వర్డ్ లు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి చిన్న తప్పిదాలు పెద్ద నష్టాలకు దారితీస్తాయని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్, మెసేజెస్, లింక్స్, ఆన్లైన్ ఆఫర్స్, ఉద్యోగ అవకాశాల పేరుతో వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. సాంకేతికత మన జీవితాన్ని సులభం చేయాలి.. మన జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టకూడదు అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు.

### సైబర్ కేటుగాళ్ల మాయలో పడితే ఖాతాలు ఖాళీ:మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

సైబర్ నేరగాళ్ల మాయలో పడి తే మన బ్యాంకు ఖాతాల్లో ఉన్న సొమ్ము క్షణాల్లో మాయం అవుతుందని సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఏసిపి చలసాని శ్రీనివాసరావు , జగ్గయ్యపేట సి ఐ పి. వెంకటేశ్వర్లు , పట్టణ ఎస్ఐ జి రాజు పాల్గొని సైబర్ నేరాల నివారణ, డిజిటల్ భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

### విద్యార్థులకు కీలక సందేశం

సైబర్ నేరాలపై అవగాహన అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు, దాని వెనుక దాగి ఉన్న ప్రమాదాలను కూడా గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా జే ఆర్ సి-విశ్వభారతి డిగ్రీ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్ , ప్రిన్సిపాల్ కే ఎస్. రమేష్ , వైస్ ప్రిన్సిపాల్, డైరెక్టర్లు జె. తిరుపతిరావు, బి వి ఎల్ నారాయణరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మాండవ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాల్లోని విద్యతో పాటు, జీవితంలో ఎదురయ్యే వాస్తవ సవాళ్లపై అవగాహన కల్పించడంలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

### చివరగా ఒక హెచ్చరిక.. ఒక బాధ్యత

ఓటిపి మీద.. పిన్ మీద. పాస్వర్డ్ మీద.. అవి ఎవరికీ చెప్పకపోవడం మీ భద్రతకు మొదటి అడుగు. డిజిటల్ ప్రపంచంలో వేగం ఎంత పెరిగిందో.. సైబర్ నేరగాళ్ల మోసాలు కూడా అంతే వేగంగా మారుతున్నాయి. అందుకే అప్రమత్తతే ఆయుధం.. అవగాహనే రక్షణ.. బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగమే భద్రతకు మార్గం అని సదస్సుల ద్వారా విద్యార్థులకు బలమైన సందేశాన్ని అందించారు.





# పనుల నాణ్యతలో రాజీ లేదు

**గుంటూరు, ఆగస్టు 18 : (మనం న్యూస్ ప్రతినిధి)** వసతి, విద్యా సంస్థల నవీకరణ (మార్పు) పనుల నాణ్యతలో రాజీ లేదని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మార్పు కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 36 వసతి,విద్యా సంస్థలలో మార్పు కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని వివరించారు. ప్రస్తుతం ఎంపిక చేసిన సంస్థలలో సుందరీకరణ, ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పడమే కాకుండా కనీస వసతులు పక్కాగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.పది మందికి ఒక మరుగుదొడ్డి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షపు నీరు పరిరక్షణ (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్) నిర్మాణాలు,సౌర విద్యుత్ కల్పన,వ్యర్థాల నివారణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.ఎల్.హర్షిత,జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి,జిల్లా గిరిజన సంక్షేమ,సాధికారత అధికారి డి.దుర్గాబాయి,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.పార్థసారథి,ఎపిఇడబ్ల్యూఐడిసి కార్యనిర్వహణ ఇంజనీర్ అనిల్ కుమార్, రహదారులు, భవనాలు శాఖ ఇంజనీర్లు,నెడ్ క్యాప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పి.హెచ్.సిలలో మంచి వైద్యం అందించాలి



**గుంటూరు, ఆగస్టు 18 (మనం న్యూస్ ప్రతినిధి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పి.హెచ్.సి)లో మంచి వైద్యం అందించి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. గుంటూరు జిల్లాలో వసతులకు కొదవ లేదని, పని చేసే వాతావరణం ఉందని, వాటిని ఉపయోగించుకుని మంచి ప్రగతి చూపించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వాతావరణం చక్కగా ఉండాలని, అనారోగ్యంతో వచ్చే వారి పట్ల ప్రేమ, అభిమానంతో మెలగాలని అన్నారు. ప్రేమతో, అభిమానంతో మాట్లాడితే అనారోగ్యం సగం తగ్గిపోతుందని చెప్పారు. మంచి వైద్యుడిగా సేవలు అందిస్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని గమనించాలని అన్నారు. మంచి సేవలు అందిస్తే ప్రజలు మంచిగా చెప్పుకుంటారని గమనించాలని చెప్పారు. 'మీ సేవలు మీ పనితీరుకు నిదర్శనంగా' ఉంటాయని పేర్కొన్నారు. వినియోగదారుడే భగవంతుడు అనే నానుడిని గుర్తించాలని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మీరే నాయకులని, ఆదర్శంగా పని చేస్తూ, సిబ్బందిని బాగా పనిచేయించాలని అన్నారు. మంచి నాయకులుగా ఉండాలని సూచించారు. వృత్తి ధర్మం నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కొన్ని సూచికలు ఇచ్చాయని, వాటిని శత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ ఒక్కరూ 'ఏ' గ్రేడ్ లో ఉండాలని, కొద్దిలో తప్పితే 'బి' గ్రేడ్ లో ఉండాలని స్పష్టం చేశారు.పని తీరు మెరుగు పరచని వైద్య అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని అన్నారు. పనితీరు మెరుగు పరచుకోవాలని,లేనిపక్షంలో నిరంతర సమీక్షలు చేయుట జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వైద్య అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) విచారణ ప్రక్రియ పక్కాగా జరగాలి



▶▶ కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు నగర పాలక సంస్థ ఆగస్టు :18 (మనం న్యూస్ ప్రతినిధి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం పారదర్శకంగా,నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరగాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ, నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు.మంగళవారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 139, 176 పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న సర్ విచారణ ప్రక్రియను పరిశీలించి, విచారణకు సంబంధించిన రికార్డులను, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ,విచారణకు హాజరయ్యే ప్రజలు మరియు దరఖాస్తుదారులు తమతో పాటు నిర్దేశిత గుర్తింపు,నివాస ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకువచ్చేలా బిఎల్ఓలు పూర్తి అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. విచారణకు అత్యవసర కారణాలతో హాజరు కాలేని వారికి పరిశీలించి,మరోమారు విచారణ సమయం కేటాయించాలని ఏఈఆర్ఓలను ఆదేశించారు. ఎలాంటి లోపాలు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా విచారణ ప్రక్రియను వేగవంతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,వారికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ బిఎల్ఓలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పర్యటనలో ఏఈఆర్ఓ జి.సాంబశివరావు, సూపర్వైజరీ అధికారి రవి కిరణ్ రెడ్డి,బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫి, మష్రూమ్ కల్టివేషన్ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ



**గుంటూరు, ఆగస్టు 18 : (మనం న్యూస్ ప్రతినిధి):** ఫోటోగ్రఫి, వీడియోగ్రఫీ, మష్రూమ్ కల్టివేషన్ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని యూనియన్ గామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ సంచాలకులు టి. సందీప్ బాబు తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.సెప్టెంబర్ 1వ తేదీ నుంచి మష్రూమ్ కల్టివేషన్ కోర్స్ లోనూ,16వ తేదీ నుంచి ఫోటోగ్రఫి, వీడియోగ్రఫీ కోర్స్ లోనూ ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు,మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉచిత శిక్షణ సమయంలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. 19 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి, ఆసక్తిగల యువత తమ వివరాలను యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో నమోదు చేసుకోవాలని కోరారు.అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డు కాపీ, ఆధారకార్డు కాపీ, నాలుగు పాస్పోర్ట్సైజు ఫోటోలు,10వ తరగతి సర్టిఫికెట్ తో గుంటూరు కొత్తపేట ఓల్ బ్యాంక్ స్ట్రీట్ లో డోర్ నంబరు 14-1-14 లో గల యూనియన్ గామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో అందజేయాలన్నారు.వివరాలకు 0863 2336912, 9700687696, 8125397953, 9949930155, 9703405066 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

# రెస్టారెంట్లకు ఏఐ భాగస్వామి.. స్విగ్గీ 'గురు'




**గాంధీనగర్ ఆగస్టు 18 మనం న్యూస్:** రెస్టారెంట్ భాగస్వాముల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ఏఐ వ్యాపార భాగస్వామి 'గురు'ను స్విగ్గీ ఆవిష్కరించింది. రెస్టారెంట్ పార్ట్నర్ యాప్లో అందుబాటులో ఉండే ఈ ఏఐ అసిస్టెంట్ ద్వారా రెస్టారెంట్ యజమానులు తమ వ్యాపార కార్యకలాపాలను సులభంగా నిర్వహించుకోవచ్చు. ఒకే సంభాషణాత్మక చాట్ ద్వారా ప్రకటనల క్యాంపెయిన్లను ప్రారంభించడం, సమీక్షించడం, సవరించడం, డిస్కౌంట్లను నిర్వహించడం వంటి పనులు చేపట్టవచ్చు. అలాగే జీఎంవీ, ఆర్డర్లు, ఏవోవీ సహా 30కిపైగా కీలక మెట్రిక్స్ను విశ్లేషించి, ఎక్కడ సమస్య ఉందో గుర్తించడంతో పాటు పరిష్కార మార్గాలను గురు సూచిస్తుంది. పన్ను నివేదికలు, చెల్లింపుల సారాంశాలను కూడా భాగస్వాములు తెలుసుకోవచ్చు. మెనూ విభాగంలో కొత్త ఐటమ్స్ జోడించడం, వాటికి వివరణలు రూపొందించడం, అధికంగా విక్రయమయ్యే వస్తువులపై వ్యక్తిగత సూచనలు పొందడం వంటి సదుపాయాలు ఉన్నాయి. హిందీ, తెలుగు సహా 20కిపైగా ప్రాంతీయ భాషల్లో గురు అందుబాటులో ఉంటుంది. 720కిపైగా నగరాల్లో ప్రారంభిస్తున్న ఈ సేవతో 2.7 లక్షలకుపైగా రెస్టారెంట్లు ప్రయోజనం పొందనున్నాయి. ఏఐని రోజువారీ రెస్టారెంట్ నిర్వహణలో భాగం చేయడం ద్వారా వేగవంతమైన నిర్ణయాలు, కార్యకలాపాల సామర్థ్యం, వ్యాపార వృద్ధికి తోడ్పాటు అందించడమే లక్ష్యమని స్విగ్గీ ఫుడ్ మార్కెట్ప్లేస్ సీఈవో రోహిత్ కపూర్ తెలిపారు.

# రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఆధునిక విధానాలు

**గాంధీనగర్ ఆగస్టు 18 మనం న్యూస్:** రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఆధునిక వైద్య విధానాలు అందుబాటులోకి రావడంతో క్యాన్సర్ కణాలను తొలగించడంతో పాటు మహిళల సహజ శరీరాకృతిని కాపాడే అవకాశం పెరిగిందని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ వైద్యులు తెలిపారు. గాంధీనగర్లోని ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్ ఆధునిక చికిత్సా విధానాలను వివరించారు. గతంలో రొమ్ము క్యాన్సర్ సోకినప్పుడు వ్యాధిగ్రస్త భాగాన్ని పూర్తిగా తొలగించడంతో పాటు చంకలోని లింఫ్ నోడ్స్ను ఎక్కువగా తొలగించాల్సి వచ్చేదన్నారు. దీంతో చేతులు వాచిపోవడం, భుజం నొప్పి, తిమ్మిర్లు వంటి దీర్ఘకాలిక సమస్యలు ఎదురయ్యేవని తెలిపారు. ప్రస్తుతం సెంటినెల్ లింఫ్ నోడ్ బయాప్సీ విధానంతో అవసరమైన మేరకు మాత్రమే లింఫ్ నోడ్స్ను తొలగిస్తున్నట్లు చెప్పారు. ఆంకోప్లాస్టిక్ సర్జరీ ద్వారా క్యాన్సర్ కణజాలాన్ని తొలగించిన వెంటనే రొమ్ము సహజ ఆకృతిని పునర్నిర్మించడం సాధ్యమవుతోందన్నారు. దీనివల్ల మహిళలు శారీరకంగానే కాకుండా మానసికంగానూ త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అవసరమైన సందర్భాల్లో సర్జరీకి ముందే కీమోథెరపీ, టార్గెటెడ్ థెరపీ వంటి చికిత్సలతో కణతుల పరిమాణాన్ని తగ్గించి, అనంతరం చిన్నపాటి శస్త్రచికిత్స ద్వారా క్యాన్సర్ను తొలగిస్తున్నట్లు తెలిపారు. ఎంఆర్ఐ, మాలిక్యులర్ టెస్టింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా క్యాన్సర్ స్వభావాన్ని మరింత కచ్చితంగా గుర్తించి చికిత్సను రూపొందిస్తున్నట్లు డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు. ప్రతి రోగికి ఒకే విధమైన చికిత్స కాకుండా వారి వయసు, జన్యుపరమైన ముప్పు, ట్యూమర్ లక్షణాలను బట్టి వ్యక్తిగత చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. తప్పనిసరి పరిస్థితుల్లో రొమ్మును పూర్తిగా తొలగించాల్సి వచ్చినా, అదే శస్త్రచికిత్స సమయంలో రోగి సొంత శరీర కణజాలం లేదా ఇంప్లాంట్లతో రొమ్ము పునర్నిర్మాణం చేయవచ్చన్నారు. ముందస్తుగా గుర్తించడం, ఆధునిక మందులు, అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతుల కలయికతో రొమ్ము క్యాన్సర్ను ఎదుర్కొంటున్న మహిళలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించగలుగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆంకాలజీ మార్కెటింగ్ మేనేజర్ సాయి వెంకట్ మద్దు, మార్కెటింగ్ ప్రతినిధి శ్యామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పి.ఎం.రాహత్ పథకంపై ప్రతి ఒక్కరూ

# అవగాహన కలిగి ఉండాలి

- ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత చికిత్స
- ప్రమాదం జరిగిన గంటలోపు ఆసుపత్రికి చేర్చిన వారికి 'గుడ్ సమారిటన్'గా రూ.25,000 ప్రోత్సాహకం
- గుడ్ సమారిటన్లకు న్యాయపరమైన ఇబ్బందులు ఉండవు - బాధితుడిని ఆసుపత్రిలో చేర్చి వెళ్లిపోవచ్చు
- జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను మరింత తగ్గించేందుకు సమన్వయంతో చర్యలు
- బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలి
- నడిచివెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు
- రహదారి భద్రతపై విస్తృత అవగాహన అవసరం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.రాజశేఖర్ బాబు





(విజయవాడ,మనం న్యూస్):రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.ఎం. రాహత్ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రమాద బాధితుడికి గరిష్ఠంగా రూ.1,50,000 వరకు నగదు రహిత చికిత్స పొందే అవకాశం ఉందని, అత్యవసర సమయంలో డబ్బు కోసం వేచి ఉండకుండా బాధితుడికి తక్షణ వైద్యం అందేలా ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లా కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం జిల్లాస్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర, కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత చికిత్స

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి వెంటనే నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా చికిత్స అందించేందుకు పి.ఎం. రాహత్ పథకంను కేంద్ర ప్రభుత్వం 2026 ఫిబ్రవరి 13న ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం కింద ప్రతి ప్రమాద బాధితుడికి గరిష్ఠంగా రూ.1,50,000 వరకు నగదు రహిత చికిత్స అందించే అవకాశం ఉందన్నారు.పథకం నిబంధనల ప్రకారం ప్రమాదం జరిగిన తేదీ నుంచి గరిష్ఠంగా 7 రోజుల వరకు ఈ వైద్య ప్రయోజనం వర్తిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడికి అవసరమైన అత్యవసర వైద్య సేవలు అందేలా చూడటమే పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.డబ్బు లేకపోవడం వల్ల అత్యవసర చికిత్స ఆలస్యం కాకుండా చూడటంతో పాటు, ప్రమాద బాధితుడి ప్రాణాలను కాపాడేందుకు తక్షణ వైద్య సహాయం అందేలా ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

### గుడ్ సమారిటన్లకు రూ.25,000 ప్రోత్సాహకం

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందించి, ప్రమాదం జరిగిన ఒక గంటలోపు ఆసుపత్రికి చేర్చే వ్యక్తిని 'గుడ్ సమారిటన్'గా గుర్తించడం జరుగుతుంది అన్నారు. ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి తరలించడం, అంబులెన్స్ లేదా పోలీసులకు సమాచారం అందించడం, అవసరమైన అత్యవసర సహాయం అందించడం వంటి చర్యలు చేపట్టే వ్యక్తులు ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. అర్హత కలిగిన గుడ్ సమారిటన్కు ప్రభుత్వం రూ.25,000 ప్రోత్సాహకం అందించే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాద బాధితుడికి సహాయం చేయడానికి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సదుద్దేశంతో ప్రమాద బాధితుడికి సహాయం చేసే గుడ్ సమారిటన్లకు అనవసరమైన న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని తెలిపారు. బాధితుడిని ఆసుపత్రిలో చేర్చి అవసరమైన సమాచారాన్ని అందించిన తర్వాత గుడ్ సమారిటన్ అక్కడి నుంచి వెళ్లిపోవచ్చని, ప్రమాద బాధితుడికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.2026 జనవరి నుంచి జూలై వరకు జిల్లాలో 583 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం తగ్గిందని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదాలు జరగడానికి ముందే కారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అవసరమైన ఇంజినీరింగ్, ట్రాఫిక్, పోలీసు చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో రహదారి పరిస్థితులు, వెలుతురు, సిగ్నలింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వేగ నియంత్రణ వంటి అంశాలను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ సమయాల్లో ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు వీఎంసీ, రవాణా, ఫైర్, పోలీస్ శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టడం అధికారుల బాధ్యత అన్నారు. నగరంలోని ఒక హోటల్ వద్ద పార్కింగ్ కారణంగా ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రజా రవాణాకు అంతరాయం కలిగించే విధంగా పార్కింగ్ నిర్వహిస్తున్న సదరు హోటల్ ట్రేడ్ లైసెన్సును నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు పోలీసు, రవాణా, మున్సిపల్, ఆర్అండ్బీ, ఎన్హెచ్ఏఐ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని, రహదారి భద్రతను సామూహిక బాధ్యతగా తీసుకుని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి: కమిషనర్ ఆఫ్ పోలీస్

కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఇది ఎంతో బాధాకరమైన విషయమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ రహదారి భద్రతా నిబంధనలను పాటించాలని సూచించారు. ప్రత్యేకంగా నడిచి వెళ్లేవారు, రహదారులు దాటేవారు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు, వృద్ధులు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. వీరి భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని ఇబ్రహీంపట్నం, కంచికచర్ల ప్రాంతాల్లో ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జరిగిన ప్రమాదాల్లో ఇబ్రహీంపట్నం ప్రాంతంలోనే 34 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో సరైన వెలుతురు లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతున్నట్లు తెలుస్తోందని, ఆయా ప్రాంతాల్లో తగిన లైటింగ్ సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నగరంలోని 17 ప్రాంతాల్లో సిగ్నల్ లైట్లు ప్రస్తుతం వినియోగంలో ఉన్నాయని, మరో 25 ప్రాంతాల్లో సిగ్నల్ లైట్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని సమావేశంలో వివరించారు. దసరా నాటికి అన్ని ప్రధాన కూడళ్లలో సిగ్నల్ లైట్లు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. 2022 సంవత్సరం నుంచి 2026 ఆగస్టు వరకు జిల్లాలో 344 హిట్ అండ్ రన్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో 273 కేసులకు సంబంధించి బాధిత కుటుంబాలకు రూ.2.32 కోట్ల పరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇంకా 40 కేసులు పెండింగ్లో ఉన్నాయని, వాటిని నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### రహదారి భద్రతకు నిరంతర చర్యలు: డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్

డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర మాట్లాడుతూ, రహదారుల భద్రతకు సంబంధించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను కమిటీ సభ్యులకు వివరించారు.రహదారి భద్రత అనేది ఒక్క ప్రభుత్వ శాఖలకు మాత్రమే సంబంధించిన అంశం కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్హెచ్ఏఐ విజయవాడ పీడీ ఎం.విద్యాసాగర్, రోడ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రంశెట్టి అంజిబాబు, పోలీసు, రవాణా, మెడికల్ అండ్ హెల్త్, వీఎంసీ తదితర శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.






# పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ తప్పనిసరి

**5-7, 15-17 ఏళ్ల వయస్సు పిల్లలకు సెప్టెంబర్ 30 వరకు ఉచితంగా బయోమెట్రిక్ అప్డేషన్**

**ఆధార్ అప్డేషన్ లేకపోతే భవిష్యత్తులో సేవలు పొందడంలో ఇబ్బందులు**

**జిల్లాలో ఆధార్ సేవలను మరింత చేరువగా, సులభంగా అందించేందుకు చర్యలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**

**విజయవాడ, ఆగస్టు 18, (మనం న్యూస్):** పిల్లల ఆధార్లో తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేషన్ను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండాసకాలంలో పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సూచించారు. ఆధార్ బయోమెట్రిక్ వివరాలను నిర్దేశిత వయస్సులో అప్డేట్ చేయకపోతే భవిష్యత్తులో ఆధార్ ఆధారిత సేవలు పొందే సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.విజయవాడ కలెక్టరేట్లోని ఏపీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఆధార్ నమోదు, అప్డేషన్ ప్రక్రియ, పెండింగ్లో ఉన్న తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేషన్లు, ఆధార్ కేంద్రాల పనితీరు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, పిల్లల వయస్సు పెరుగుతున్న కొద్దీ వారి బయోమెట్రిక్ వివరాలను ఆధార్లో అప్డేట్ చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. 5-7 సంవత్సరాలు మరియు 15-17 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేషన్ను సెప్టెంబర్ 30, 2026 వరకు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లల ఆధార్ బయోమెట్రిక్ వివరాలను నిర్దేశిత గడువులోగా అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేషన్ పెండెన్సీపై అధికారులు కలెక్టర్కు వివరాలు అందించారు. 5-7 సంవత్సరాల వయస్సు పిల్లల్లో 31,184 మంది, 15-17 సంవత్సరాల వయస్సు పిల్లల్లో 37,470 మంది బయోమెట్రిక్ అప్డేషన్ పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 68,654 మంది పిల్లల బయోమెట్రిక్ అప్డేషన్ను ప్రత్యేక దృష్టితో పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 206 ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గత నెల రోజుల్లో జిల్లాలో ఆధార్ ఎన్రోల్మెంట్, అప్డేషన్కు సంబంధించి 28,821 కార్డుల ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడించారు. ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా, వేగంగా అందేలా కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ జిల్లా కలెక్టరేట్లో పర్మనెంట్ ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని ఆర్డీవో కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా పర్మనెంట్ ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఆధార్ నోడల్ అధికారిని ఆదేశించారు. ప్రజలు తమకు సమీపంలోని ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు విద్యాశాఖ, ఐసీడీఎస్, ఇంటర్మీడియట్ విద్యాశాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలల స్థాయిలో పిల్లలకు, తల్లిదండ్రులకు ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న పిల్లలను గుర్తించి, వారి ఆధార్ అప్డేషన్ను గడువులోగా పూర్తి చేసేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ ఎన్రోల్మెంట్, అప్డేషన్ సేవలు ప్రజలకు మరింత చేరువగా, సులభంగా అందించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ అవసరమయ్యే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే వివరాలను సరిచూసుకుని, అవసరమైన అప్డేషన్లను పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి జిల్లా ఆధార్ నోడల్ అధికారి కె.వై.ఎస్.ఆర్. రవికుమార్, హైదరాబాద్ యూఐడీఏఐ రీజనల్ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఏ.సత్యకళ, వీఎంసీ డిప్యూటీ కమిషనర్ శకుంతల, డీఎస్పీ సత్యనారాయణ, డీఈఓ సత్యకళ, డీఐఓ ప్రభాకర్, డీఆర్డీఏ పీడీ నాంచారారావు, డీఎంహెచ్ఓ, డ్వామా, పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాలో పోలీసు వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లు

- **100 రోజుల్లో గంజాయి నిర్మూలన మాటలు ఏమయ్యాయి?**
- **డ్రోన్లతో గంజాయి నియంత్రణ ఎక్కడ?**
- **ప్రకాశం ఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలి**
- **వంగవీటి నరేంద్ర డిమాండ్**




**తాడేపల్లి,ఆగష్టు,18,(మనం ప్రతినిధి):**పోలీసులే గంజాయి, మద్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొంటే ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర ప్రశ్నించారు. ప్రకాశం జిల్లా అద్దంకి మండలం శంఖవరప్పాడు వద్ద పోలీసు వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లు బయటపడిన ఘటన వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలు ఎంతగా దిగజారిపోయాయో కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోందని మండిపడ్డారు. గంజాయిని 100 రోజుల్లో నిర్మూలిస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన చంద్రబాబు, లోకేష్, అనిత.. ఇప్పుడు పోలీసు వాహనంలోనే గంజాయి బయటపడటంపై ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.

## ప్రకాశం ఘటనపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

ప్రైవేట్ వాహనంలో ఇద్దరు పోలీసు అధికారులు ఉండటం, వెనుక డిక్కీలో గంజాయి, మద్యం బాటిళ్లు, పోలీసు దుస్తులు కనిపించడం, ప్రమాదం తర్వాత ప్రజలు వీడియో తీసి ఈ విషయం బయటకు తీసుకురావడం జరిగింది. ఆ ఘటనపై 24 గంటల తర్వాత ప్రకాశం జిల్లా ఎస్పీ వివరణ ఇచ్చారు. నిజంగా పోలీసులు గంజాయిని ఒకచోట రికవరీ చేసి తీసుకెళ్తుంటే.. రికవరీ ఎక్కడ జరిగింది? ఎంత పరిమాణంలో స్వాధీనం చేసుకున్నారు? పోలీసు అధికారులు సివిల్ డ్రెస్సుల్లో ఎందుకు ఉన్నారు? ఫిర్యాదు ఎక్కడి నుంచి వచ్చింది? అనే వివరాలను ప్రజలకు చెప్పాలి. ప్రజలు నిలదీసిన సమయంలో ఆ విషయాలు చెప్పకుండా 24 గంటల తర్వాత ఎస్పీ వివరణ ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి తప్పు చేసిన వారు ఎంతటివారైనా చర్యలు తీసుకోవాలి. ఘటనను వీడియో తీసిన ప్రజలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టకూడదు.

## గంజాయి నియంత్రణలో వైయస్సార్సీపీ ప్రభుత్వ చర్యలు

వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) ఏర్పాటు చేసి గంజాయి సాగు, రవాణాపై కఠిన చర్యలు తీసుకున్నాం. 'ఆపరేషన్ పరివర్తన' ద్వారా గంజాయి సాగుదారులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించి, వారి జీవనోపాధిలో మార్పు తీసుకురావడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. 2021 సెప్టెంబరు నాటికి 220 కేసులు నమోదు చేసి 384 మందిని అరెస్టు చేసి, 18,686 కిలోలకుపైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నాం. 2020 నుంచి 2022 మధ్య రెండు లక్షల కిలోల గంజాయి పొడిని ధ్వంసం చేశాం. రూ.500 కోట్ల విలువైన గంజాయి, రూ.9,500 కోట్ల విలువైన గంజాయి పంటను పోలీసులు దగ్గరుండి ధ్వంసం చేశారు. గంజాయి సాగు, వ్యాపారం, అక్రమ రవాణాపై సమాచారం కోసం 14500 టోల్ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశాం. ఇన్ని చర్యలు చేపట్టిన వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని విమర్శించిన వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థనే మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు ఉపయోగించడం సిగ్గుచేటు. పోలీసులు రెడ్బుక్ రాజ్యాంగానికి కాకుండా అంబేద్కర్ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించాలి. లేదంటే భవిష్యత్తులో ప్రజల ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుంది అని వంగవీటి నరేంద్ర హెచ్చరించారు.

## గంజాయి నియంత్రణపై కూటమి మాటలు ఏమయ్యాయి?

2024 ఎన్నికల ముందు చంద్రబాబు, లోకేష్, అనిత గంజాయిపై ఎన్నో మాటలు చెప్పారు. తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో గంజాయిని నిర్మూలిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక డ్రోన్లతో గంజాయి సాగును గుర్తించి అరికట్టామని, రాష్ట్రాన్ని గంజాయి రహితంగా మార్చామని ప్రచారం చేసుకున్నారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. రాష్ట్రంలో గంజాయి, మద్యం, ఇతర మత్తు పదార్థాలు విచ్చలవిడిగా అందుతున్నాయి. ప్రకాశం జిల్లా అద్దంకి మండలం శంఖవరప్పాడు ఘటన దీనికి తాజా ఉదాహరణ. గంజాయి, మద్యం అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీసుల వాహనంలోనే అవి బయటపడటం కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

# వైయస్ జగన్‌ను కలిసిన తూమాటి మాధవరావు

- **శాసనమండలి డిప్యూటీ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తూమాటి**

**తాడేపల్లి, ఆగస్టు, 18,(మనం ప్రతినిధి):** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ను ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కలిశారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా తూమాటి మాధవరావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ అభ్యర్థిగా తూమాటి మాధవరావు పేరును వైయస్ జగన్ ఇప్పటికే ప్రకటించించారు. పార్టీ ఎమ్మెల్సీలంతా సమన్వయంతో పనిచేసి ఆయన ఎన్నిక సాఫీగా జరిగేలా పూర్తి మద్దతు ఇవ్వాలని కూడా వైయస్ జగన్ సూచించారు.





## విజయవాడలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ






- **జెండా ఊపి ప్రారంభించిన ఆర్ అండ్ బి ఇంజనీర్-ఇన్-చీఫ్ వి.రామచంద్ర**
- **మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు**

**విజయవాడ,ఆగష్టు, 18,(మనం న్యూస్)ః** కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ చేపట్టిన 'నశా ముక్త్ భారత్ అభియాన్' (ఎన్ఎమ్ బిఏ),లో భాగంగా రాష్ట్ర రోడ్లు భవనాల (ఆర్ అండ్ బి) శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఈ ర్యాలీని ఆర్ అండ్ బి ఇంజనీర్-ఇన్-చీఫ్ వి. రామచంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ,రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్పై ప్రజలను చైతన్యపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే అరికట్టకపోతే సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలుసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమ పరిధిలోని వారికి కూడా అవగాహన కల్పించాలని ఈ ర్యాలీని చేపట్టడం జరిగిందన్నారు. సమాజానికి పెను ముప్పుగా మారిన మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని, మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ కె. నవీన్ మాట్లాడుతూ సమాజానికి పెను ముప్పుగా మారిన మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు, డ్రగ్స్కు బానిస కాకుండా ఆరోగ్యకరమైన, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో, యువతలో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బెంజ్ సర్కిల్ మీదుగా ఆర్ అండ్ బి శాఖ హెచ్ఓడీ భవనం వరకు సాగింది. అవగాహన ర్యాలీలో సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.వి. భాస్కరరావు, ఇఇ రవిశంకర్, డిఇఇ వై.శశిభూషణ్ తో పాటు శాఖకు చెందిన సుమారు 100 మందికి పైగా అధికారులు, ఉద్యోగులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు.



## ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వండి

- **పీఎండీఎస్ విధానంతో పంటలకు స్థిరత్వం**
- **ఎల్నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోండి**
- **ప్రకృతి వ్యవసాయం అన్నదాతలకు వరం**
- **పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,ఆగష్టు, 18,(మనం ప్రతినిధి)ః** ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని తెలిపారు. మైలవరం మండలం, మొరుసుమిల్లిలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రస్తుతం సాగుచేస్తున్న పంటలు, ఆ పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఎల్నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళికను వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల కారణంగా పంటలకు నష్టం వాటిల్లినప్పుడు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడంలో పంటల బీమా ఎంతో కీలకమని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. పీఎండీఎస్ పంటల సాగు ద్వారా నేలలో ఉష్ణోగ్రత తగ్గి, తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండి పంటల స్థిరత్వం పెరుగుతుందన్నారు. అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగుతో పాటు పశు పోషణపైనా దృష్టిసారించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రకృతి వ్యవసాయం అన్నదాతలకు వరమని.. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించి, రైతులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతోందని.. వీటిని రైతులు సద్వినియోగం చేసుకుని, సమర్థవంతమైన పంటల సాగు విధానాలను అవలంబించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పీఎండీఎస్ పంటల క్షేత్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రైతులతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్ తిరుమలదేవి, వ్యవసాయ శాఖ ఏడీ ఎం.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







## ఏపీ ఎయిమ్స్ యాప్‌తో పారదర్శక సేవలు

- **జిల్లా వ్యాప్తంగా తగినంత ఎరువుల నిల్వలు**
- **ఎరువుల సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ రూరల్, ఆగష్టు, 18,(మనం న్యూస్)ః** రైతులకు ఎరువుల సరఫరాలో పారదర్శకత, సమర్థత పెంపొందించేందుకు ఏపీ ఎయిమ్స్ యాప్ దోహదం చేస్తోందని.. జిల్లాలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన మేరకు నిల్వలు అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం మైలవరం మండలం, మొరుసుమిల్లిలో పీఏసీఎస్ ఎరువుల సరఫరా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎరువుల కేంద్రంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన సరఫరాకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఏపీ ఎయిమ్స్ యాప్పై రైతుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా పీఏసీఎస్ల వద్ద 2,532 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల విక్రేతల వద్ద 4,148 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. డీఏపీని చూస్తే పీఏసీఎస్ల వద్ద 591 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల విక్రేతల వద్ద 586 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు వెల్లడించారు. ఎరువుల విక్రయాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు ఉంటే కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 9154970454 ను సంప్రదించవచ్చని సూచించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ఎరువుల సరఫరా వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నామని.. వ్యవసాయ సీజన్ పూర్తయ్యే వరకు ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.













# పేదలకు నాణ్యమైన వైద్యం - మా ధ్యేయం

## పారదర్శకతతోనే వైద్య విద్య అభివృద్ధి

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విసి డా. పులాల చంద్రశేఖర్

**(విజయవాడ,మనం బ్యూరో):** రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. పులాల చంద్రశేఖర్ స్పష్టం చేశారు. 'మనం' బృందం ఆయనను ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.విసి చంద్రశేఖర్ మాట్లాడుతూ పారదర్శక పరీక్షలు - విశ్వవిద్యాలయంలో ప్రవేశాల నుంచి ఫలితాల వరకు పూర్తి పారదర్శకత పాటిస్తున్నాము. . వైద్య రంగ అభివృద్ధి - కొత్త సూపర్ స్పెషాలిటీ విభాగాలు, ఆధునిక పరిశోధనలతో రాష్ట్ర వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నాము. గ్రామీణ వైద్యం - అవుట్ రీచ్ క్యాంపులు, టెలి మెడిసిన్ ద్వారా గ్రామాలకు వైద్యం చేరువ చేస్తున్నాము. విద్యార్థుల శిక్షణ - అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులను సమర్థవంతమైన డాక్టర్లుగా తీర్చిద్దుతున్నాము. తెలుగులో అవగాహన ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు తెలుగు భాషలో సమాచారం అవసరమని, 'మనం ' వంటి పత్రికలు కృషి చేయాలని సూచించారు.రాబోయే రోజుల్లో ఎఐ ఆధారిత రోగ నిర్ధారణ, క్యాన్సర్, గుండె, కిడ్నీ చికిత్సలను మరింత అభివృద్ధి చేస్తామని, పేదలకు ఉచిత వైద్య శిబిరాలు పెంచుతామని విసి హామీ ఇచ్చారు.

అనంతరంఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ విసి డాక్టర్ పులాల చంద్రశేఖర్ ని ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్. అసోసియేషన్ అఫ్ ప్రింట్ అండ్ బ్రాడ్ కాస్ట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపిబిడబ్ల్యూజె) వ్యవస్థాపక అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్. మనం దినపత్రిక స్పెషల్ కరెస్పాండెంట్, అమరావతి, ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్,కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాల బ్యూరో చీఫ్ పి.మీరాహుస్సేన్ ఖాన్, జర్నలిస్టులు పంగులూరు వెంకట్రావు చౌదరి,అన్నవరపు చంద్రశేఖర్ తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# నవ గుంటూరులో భాగంగా నగరంలో పచ్చదనం పెంపే లక్ష్యంగా మొక్కలు నాటడం జరుగుతుందన్న నగర కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ ఆగస్టు :18 (మనం న్యూస్ ప్రతినిధి)** బూనవ గుంటూరుబూలో భాగంగా నగరంలో పచ్చదనం పెంపు కోసం రోడ్ల వెంబడి, పార్క్ ల్లో నిర్దేశిత లక్ష్యానికి తగిన విధంగా మొక్కలను విరివిగా నాటడం, వాటిని సంరక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్, హార్టికల్చరల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉద్యోగ నగర్, జెకెసి కాలేజీ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్, మల్లికార్జునపురం, బాలాజీ నగర్, చిన్నేరు కుంట, హెడ్ వాటర్ వరక్స్ ని పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నవ గుంటూరులో భాగంగా నగరంలో పచ్చదనం పెంపే లక్ష్యంగా మొక్కలు నాటడం జరుగుతుందని, ప్రధానంగా రోడ్లకి ఇరువైపులా, డివైడర్లతో పాటు నూతన రోడ్ల నిర్మాణ ప్రతిపాదనల్లో మొక్కలు కూడా ఉండేలా చూడాలని ఎస్ఈని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్ రెడ్డిపాలెంలోని పార్క్ ని పరిశీలించి, పెండింగ్ పనులను వెంటనే పూర్తీ చేయాలని, పార్క్ లో గ్రీనరీ లాన్, మొక్కలు నాటాలని ఏడీహెచ్, డిఈఈని ఆదేశించి, పార్క్ నిర్వహణకు వాకర్స్ కమిటీ ముందుకు రావాలని కోరారు. రోడ్లకు ఇరువైపులా నాటే మొక్కలకు సపోర్ట్ గా కర్రలను కట్టాలని, ఎప్పటికప్పుడు నీటిని అందించాలని ఏడీహెచ్ ని ఆదేశించారు. చిన్నేరుకుంటని పరిశీలించి, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలన్నారు. హెడ్ వాటర్ వరక్స్ ని పరిశీలించి, గుంటూరు నగరానికి ఉండవల్లి దగ్గర ప్రకాశం బ్యారేజి నుండి పైప్ లైన్ ద్వారా నేరుగా నీటిని పంపింగ్ చేసి, తక్కెళ్లపాడు ట్రీట్మెంట్ ప్లాంట్ లో ఫిల్టర్ చేసి, క్లోరింగ్, ఆలం తగు మోతాదులో కలిపి సరఫరా చేస్తామని, గుంటూరు చానల్ నుండి నీటిని తీసుకోవడంలేదన్నారు.హెడ్ వాటర్ వరక్స్ లో ఎప్పటికప్పుడు నీటి నాణ్యతను తనిఖీ చేసి, నిర్దేశిత రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్లాంట్ పరిసరాల్లోకి ఇతరులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. అనంతరం ఇటీవల బృందావన్ గార్డెన్స్ రోడ్ విస్తరణలో ప్రభావితమయ్యే చెట్లను ట్రాన్స్ లొకేషన్ లో భాగంగా హెడ్ వాటర్ వరక్స్ ప్లాంట్ పరిసరాల్లో నాటిన చెట్లను పరిశీలించి,వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏడీహెచ్ ని ఆదేశించారు.పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ శ్రీనివాస్, వెంకటరమణ, ఏడీహెచ్ శాంతి,ఏసిపీ జకిరా,ఎస్ఎస్ లు సోమశేఖర్,అయూబ్ ఖాన్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్,ప్రజారోగ్య అధికారులు,సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి కమ్మ సంఘం చేయూత

**కంచికచర్ల ఆగస్టు 18 (మనం న్యూస్);** గుజరాత్ యూనివర్సిటీ నందు ఎంఎస్సీ బయో కెమిస్ట్రీ ఫోరెన్సిక్ సైన్స్ విద్యని అభ్యసిస్తున్న కంచికచర్లమండల పరిధిలోని పరిటాల గ్రామానికి చెందినపేద విద్యార్థిని సరిపిల్లి దివ్యశ్రీ కి స్థానిక కమ్మ సంఘం నేతలు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి మండల పార్టీఅధ్యక్షులు కోగంటి బాబు చేతుల మీదుగా కమ్మ సంఘం కార్యాలయం నందు మంగళవారం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు విద్యార్థినితో మాట్లాడుతూ చదువులలో బాగా రాణించాలని ఆ విద్యార్థిజుజీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘ ప్రతినిధులు అట్లూరి రాఘవ(నాని) మలినేని శ్రీనివాస్ స్థానిక సొసైటీ అధ్యక్షులు గుత్తరత్నం క్లస్టర్ ఇంచార్జి ఆడపనేని లక్ష్మణరావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గుత్తాఓంకార్ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.



# పేదల వైద్య సహాయానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చొరవ



▶▶ శీలం పద్మ కు రూ. 1,01400/-లు. ఎల్. ఓ. సి అందజేసిన లంక లితీష్

మైలవరం ఆగష్టు 18 మనం న్యూస్:పేద ప్రజలకు వైద్యపరంగా అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు కృషి చేస్తున్నారని, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ అన్నారు. టౌన్ లో శీలం పద్మ వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్న నేపథ్యంలో, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సిఫారసుతో రూ.10, 1400/- విలువైన ఎల్. ఓ. సి. మంజూరైంది. మంజూరై న ఎల్.ఓ.సి.ను ఎమ్మెల్యే కార్యాలయంలో నాయకు లతో కలిసి శీలం పద్మ కు లంక లితీష్ అందజేశారు. ఈ సందర్భంగా లితీష్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాల కు అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం నుంచి అందే సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కా రానికి తక్షణమే స్పందిస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సహాయం అందేలా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ జల్లి కృష్ణ,టౌన్ పార్టీ సెక్రటరీ వేముల అంకరాజు, దూరు బాలకృష్ణ, షేక్ బాజీ, తాళ్లూరి శేషగిరి రావు, నూతక్కి సతీష్, గుండె బోయిన రమణ, పరికల సాంబయ్య, తమ్మిశెట్టి శ్రీను, వేములకొండ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై ఐదు రోజుల హ్యాండ్స్ - ఆన్ వర్క్‌షాప్ ప్రారంభం

మైలవరం ఆగష్టు 18 మనం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఎల్ బీ ఆర్ సీ ఈ ఏ సీఎం స్టూడెంట్ చాప్టర్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ క్లబ్ మరియు ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సహకారంతో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ 'పై ఐదు రోజుల (ఆగస్టు 18 నుంచి 22వ తేదీ వరకు) హ్యాండ్స్ - ఆన్ వర్క్షాప్ ను నిర్వహించుచున్నారు. ఈ వర్క్షాప్ కు ఎస్. ప్రదీప్ కుమార్, ట్రైనర్ డైరెక్టర్, స్మార్ట్ హోమ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్, విజయవాడ వారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిం చారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, ఐఓటీ ద్వారా వాస్తవ ప్రపంచ సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించవచ్చని వివరించారు. రాస్బెర్రీ పై పికో డబ్ల్యూ, మైక్రోపైథాన్, ఫైర్బేస్ వంటి సాంకేతికతలపై విద్యార్థులకు హ్యాండ్స్ - ఆన్ శిక్షణ అందించ నున్నట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఎస్. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత సాంకేతిక యుగంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఐఓటీ పరికరాలు, ప్రోగ్రామింగ్, క్లౌడ్ ఇంటి గ్రేషన్ వంటి అంశాలను ప్రాక్టికల్గా నేర్చుకోవడం ద్వారా పరిశ్రమ అవసరాల కు అనుగుణమైన నైపుణ్యా లను పెంపొందించు కోవాలని సూచించారు. డీన్ అకడమిక్స్ ఎం. శ్రీనివాస రావు మాట్లాడు తూ, స్మార్ట్ హోమ్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, స్మార్ట్ సిటీస్ వంటి రంగాల్లో ఐఓటీ వినియోగం వేగంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ ఆధారిత శిక్షణ ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత మరియు ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఎస్. నాగార్జున రెడ్డి, డీన్ అకడమిక్స్ ఎం. శ్రీనివాస రావుతో పాటు సీఎస్ఈ విభాగానికి చెందిన అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పటిష్ట భద్రత



▶▶ ఏర్పాట్లను సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐ జి పి తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు తుళ్లూరు ఆగస్టు: 18 (మనం న్యూస్ ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర వీవీఐపీలు,వీఐపీల భద్రతతో పాటు శాసనసభ పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గుంటూరు జిల్లా పోలీసులు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ ఐ జి తో కలిసి తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని శాసనసభ పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.అసెంబ్లీకి వచ్చే ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టులు, వాహన తనిఖీ కేంద్రాలు, ప్రవేశ ద్వారాలు, వీఐపీ/వీవీఐపీ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు.ప్రతి వ్యక్తి, వాహనాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాల కదలికలను గుర్తించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు .అసెంబ్లీ భవనం, శాసనసభ-శాసన మండలి హాళ్లు,ప్రవేశ ద్వారాలు,పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తమకు కేటాయించిన ప్రాంతాలను విడిచిపెట్టకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.భద్రతా పర్యవేక్షణలో డ్రోన్ నిఘా,సీసీ కెమెరాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.ప్రత్యేక శాఖ, ఇంటెలిజెన్స్ విభాగాల నుంచి అందే సమాచారాన్ని నిరంతరం విశ్లేషిస్తూ ముందస్తు అప్రమత్తతతో చర్యలు చేపట్టాలని సూచించారు.అవసరమైన ప్రాంతాల్లో వీవీఐపీ/వీఐపీ రోడ్ ఓపెనింగ్ పార్టీలను, ఏరియా డామినేషన్ టీములను సమర్థవంతంగా వినియోగించాలని,అసెంబ్లీ పరిసరాల్లో అనుమానాస్పద కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు.బాంబ్ డిస్పోజల్ టీమ్లు,డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు,హ్యాండ్హెల్ మెటల్ డిటెక్టర్లు,ఇతర ఆధునిక తనిఖీ పరికరాలను నిబంధనల ప్రకారం వినియోగిస్తూ భద్రతా తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు,విలేకరులు, సిబ్బంది మరియు ఇతర ముఖ్య వ్యక్తులతో విధి నిర్వహణలో మర్యాదపూర్వకంగా, సమన్వయంతో వ్యవహరిస్తూనే భద్రతా నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సడలించరాదని స్పష్టం చేశారు.అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో అనుమతి లేని ర్యాలీలు, ధర్నాలు,నిరసనలు లేదా ఇతర కార్యక్రమాలకు అవకాశం ఇవ్వకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ముందుగానే గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సాధారణ ప్రజలు,స్థానికులు, ఉద్యోగులు ,అత్యవసర సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్, వాహనాల నియంత్రణ తదితర అంశాల్లో సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో వివిధ విభాగాల మధ్య త్వరిత సమాచార మార్పిడి, సమన్వయం ,సమర్థవంతమైన స్పందన ఉండేలా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని,ప్రతి షిఫ్ట్లో విధుల బాధ్యతలను తదుపరి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని ఆదేశించారు .అసెంబ్లీ సమావేశాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా,సజావుగా జరిగేలా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అత్యంత అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ ఆదేశించారు.ఈ పరిశీలనలో పాల్గొన్న అధికారులు: ఏటీవీ రవికుమార్ అడిషనల్ ఎస్పీ (లా ఆర్డర్), అలహరి శ్రీనివాస్ ఎస్బీ డీఎస్పీ, సుంకరయ్య ఏఆర్ డీఎస్పీ,ఎస్బిసిఐ మల్లికార్జున రావు సీఐ, సి ఐ కె శ్రీనివాసరావు తుళ్ళూరు పిఎస్,ఆర్ఐ లు కృష్ణయ్య, శ్రీహరి రెడ్డి,పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఇతర బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని మేఘా వైద్య శిబిరాలు నిర్వహిస్తాం

▶▶ ప్రెసిడెంట్ మత్తి సాంబశివరావు


▶▶ శేరి నరసన్నపాలెం మేఘా వైద్య శిబిరంలో 534 మందికి వైద్య పరీక్షలు



హనుమాన్ జంక్షన్: ఆగస్ట్ 18 ( మనం న్యూస్ ): గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ లయన్స్ క్లబ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో మల్టీ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని బాపులపాడు మండల డిప్యూటీ ఎం డి ఓ, ఎస్ ఎన్ పాలెం గ్రామ ప్రత్యేక అధికారి కే.సంపత్ కుమార్ ఆర్మూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె ఎల్ ఎన్ మూర్తి అన్నారు. శేరీనరసన్న పాలెం గ్రామంలో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవాడ కామినేని హాస్పిటల్స్, శంకర నేత్ర చికిత్సలయ, హనుమాన్ జంక్షన్ సీతామహాలక్ష్మి నర్సింగ్ హోమ్ సహకారంతో సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ నేత్ర చికిత్సలయ కంటి డాక్టర్ అనూష ఆధ్వర్యంలో 220 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటిచూపు కు శస్త్రచికిత్స అవసరమైన ఏడుగురు తో పాటు 53 మందికి అవసరమైన కళ్ళజోళ్లను ఉచితంగా అందించనునట్లు లయన్స్ ప్రెసిడెంట్ మత్తి సాంబశివరావు తెలిపారు. అనూస్ హాస్పిటల్స్, రుమటాలజీ డాక్టర్ చెన్నుపాటి యోగిత ఆధ్వర్యంలో 122 మందికి కీళ్లవాతం,మోకాళ్ళ నొప్పులు తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మత్తి శ్రీరామ్ ఆధ్వర్యంలో 43 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కామినేని హాస్పిటల్స్ వైద్యుడు డాక్టర్ అర్చన ఆధ్వర్యంలో 176 మందికి అత్యాధునిక ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు నిర్వహించారు.కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారి ఉచితంగా నిర్వహించేందుకు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు లయన్స్ కార్యవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ పాలెం మాజీ సర్పంచ్ అడపా అంజిబాబు, యుగేశ్వరరావు, లయన్స్ కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, కోశాధికారి మత్తి రాంబాబు, లయన్ కళ్లేపల్లి నారాయణరావు, నండూరి సత్య వెంకటేశ్వర శర్మ ,చలసాని వెంకటేశ్వరరావు,అక్కినేని శ్రీనివాస పణీంద్ర, లయన్ వీరమాచినేని నాగయ్య తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

# పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాలి

▶▶ గోదావరి పుష్కరాల్లో పురోహితులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి



**గాంధీనగర్ ఆగస్టు 18 మనం న్యూస్ :** పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా అధికారికంగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ప్రభుత్వాన్ని కోరింది. రాబోయే గోదావరి పుష్కరాల్లో పురోహిత సమాఖ్యకు తగిన ప్రాతినిధ్యం కల్పించి, పుష్కర సమావేశాలు, ధార్మిక కార్యక్రమాల్లో పురోహితుల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ అంశాన్ని శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సమాఖ్య తరఫున కృతజ్ఞతలు తెలిపింది. కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన 'దేవాలయాలు -బ్రాహ్మణ సంక్షేమం' హామీలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి అమలు చేయాలని సమాఖ్య ప్రతినిధులు కోరారు. పౌరోహిత్యానికి అధికారిక గుర్తింపుతో పాటు ప్రతి పురోహితుడికి రూ.5 లక్షల ఆరోగ్య, ప్రమాద బీమా, గుర్తింపు కార్డు, ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, పురోహిత పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందించాలని కోరారు. అర్చకుల వేతనాలను పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.. వైదిక ఆగమ స్వాతంత్ర్యాన్ని క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలు చేయాలని, ఆలయ ట్రస్ట్బోర్డుల్లో బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ప్రైవేట్ ఆలయ అర్చకులకు కనీస వేతనం, ప్రతి నియోజకవర్గంలో అపరకర్మ భవనాలు, వేద విద్యకు మరింత ప్రోత్సాహం, దేవాలయాలపై దాడుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాఖ్య వ్యవస్థాపకుడు, గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి సారథ్యంలో, రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి సునీల్ శర్మ నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీధర్ శర్మ, రాష్ట్ర కోశాధికారి కట్టా బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర యువజన అధ్యక్షుడు శిష్టా మణికంఠ, రాష్ట్ర యువజన కార్యదర్శి యామిజాల కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కౌశిక ప్రసాద్ పాల్గొన్నారు. ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అక్షరాలా అమలు చేసి బ్రాహ్మణ సమాజానికి భరోసా కల్పించాలని వారు కోరారు.

# కీసర బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని మృతదేహం

▶▶ పోలీసులు కేసు చేదించే విధంగా దర్యాప్తు



**కంచికచర్ల ఆగస్టు 18(మనం న్యూస్):** కంచికచర్ల మండలంలోని కీసర మునేటి బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం కావడంతో స్థానికంగా కలకలం రేపింది. మంగళవారం బ్రిడ్జి వద్ద మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కంచికచర్ల పోలీసులు, క్లూస్ టీం ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మృతదేహాన్ని నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతుని గుర్తింపు, మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టామని తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామం మునేరులో మహిళా మృతదేహం పోలీసుల సమాచారం మేరకు మృతదేహం గుర్తించిన వారు కంచి చర్ల పోలీస్ స్టేషన్ నందు సంప్రదించవలసిందిగా కోరారు ఫోన్ నెంబర్ 9440796460 సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కంచికచర్ల

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రజల సహకారం అవసరం

▶▶ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై గుంటూరు నగర పాలక సంస్థ కఠిన చర్యలు అభినందనీయం

▶▶ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు పశ్చిమ ఆగస్టు :18 (మనంప్రతినిధి):** గుంటూరు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు పూర్తిగా నిషేధించేందుకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ (జీఎంసీ) చేపడుతున్న చర్యలు అభినందనీయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు.ప్లాస్టిక్ కాలుష్యం నేడు పర్యావరణానికే కాకుండా మానవాళికి, పశుపక్ష్యాదులకు తీవ్ర ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఒక సెల్ఫీ వీడియో ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, అనేక జీవరాశులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని,ఈ సమస్యను నివారించేందుకు ప్రభుత్వం, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గతంలో ఎన్నోసార్లు కోరినట్లు తెలిపారు. ఆ దిశగా జీఎంసీ అధికారులు ముందడుగు వేయడం సంతోషకరమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయదారులకు, వినియోగదారులకు ఇప్పటికే నెల రోజుల క్రితమే నోటీసులు జారీ చేసి అవగాహన కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.నిర్దేశిత ప్రమాణాలకు లోబడని ప్లాస్టిక్ ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని సూచించినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, అందుకే జీఎంసీ అధికారులు నిబంధనలను ఉల్లంఘించిన వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున ప్లాస్టిక్కు స్వాధీనం చేసుకుంటున్నారని చెప్పారు. అయితే కేవలం వ్యాపారులను నియంత్రించడం మాత్రమే సరిపోదని,ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ వ్యర్థాల కోసం ప్రత్యేక డస్ట్బిన్ ఏర్పాటు చేసుకోవాలని,నీటి సీసాలు, చిప్స్ ప్యాకెట్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను వేరు చేసి నిల్వ చేయాలని సూచించారు. వారానికి ఒకసారి వాటిని పారిశుధ్య సిబ్బందికి అప్పగించేలా అలవాటు చేసుకోవాలని కోరారు. జీఎంసీ ఆధ్వర్యంలో ఇంటింటి చెత్త సేకరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర చెత్తతో కలిపి ఇస్తే వాటిని తిరస్కరించే విధానాన్ని అమలు చేయాలని సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందువల్ల ప్రతి కుటుంబం ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రపంచంలోని అత్యంత పరిశుభ్రమైన నగరాలు, అభివృద్ధి చెందిన దేశాలు పరిశుభ్రతలో ముందుండటానికి ప్రభుత్వాల కఠిన చర్యలతో పాటు ప్రజల సహకారమే ప్రధాన కారణమని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన, భాగస్వామ్యం ,సహకారం పెరిగితేనే ప్లాస్టిక్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలపాలని,పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నియంత్రణ కోసం గత కొన్ని నెలలుగా నిరంతర కృషి చేస్తున్న జీఎంసీ కమిషనర్ మయూర్ అశోక్,జిల్లా కలెక్టర్ సిఎం సాయికాంత్ వర్మ,తో పాటు సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు అమలు చేస్తూ ప్లాస్టిక్ నియంత్రణకు కార్యాచరణ చేపట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మిర్చి ఎగుమతిదారులతో చైర్మన్ కుర్రా అప్పారావు సమావేశం



**గుంటూరు: ఆగస్టు 18 (మనం న్యూస్ ప్రతినిధి)** గుంటూరు మిర్చి యార్డ్లో మంగళవారం మిర్చి ఎగుమతిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు,ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో శ్రీలంకలో నిలిచిపోయిన మిర్చి కంటైనర్లకు సంబంధించిన (అఫ్లాటాక్సిన్) సమస్యపై ప్రధానంగా చర్చించారు.శ్రీలంకలో నిలిచిన మిర్చి కంటైనర్ల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి,సంబంధిత అంశాలపై తగిన నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడుతుందని చైర్మన్ కుర్రా అప్పారావు , తెలిపారు.ఈ సందర్భంగా ఎగుమతిదారులు పలు సూచనలు చేశారు.ముఖ్యంగా ప్రతి మండలానికి మిర్చిని ఎండబెట్టేందుకు ప్రత్యేక ప్లాట్ఫారమ్లు ఏర్పాటు చేయాలని,అలాగే రైతులు కూడా మిర్చిని పూర్తిగా ఎండబెట్టి,నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు.మిర్చిని సక్రమంగా ఎండబెట్టడం ద్వారా నాణ్యతను కాపాడటంతో పాటు అఫ్లాటాక్సిన్ వంటి సమస్యలను నివారించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఎగుమతిదారులు చేసిన సూచనలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి, అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు.దృష్టికి తీసుకెళ్లి,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చైర్మన్ కుర్రా అప్పారావు, తెలిపారు.ఈ సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ కాకుమాను శ్రీనివాస్,గ్రేడ్ సెక్రటరీ చంద్రిక,ఇంటర్నేషనల్ ఎక్స్పోర్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెలగపూడి సాంబశివరావు,సెక్రటరీ తోట రామకృష్ణ , బండారు జిగురాజు, ఏలినేది శ్రీనివాస్, తదితర ఎగుమతిదారులు పాల్గొన్నారు.

## బీసీ వడ్డెర సామాజిక వర్గం కి చెందిన దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ స్థానం కేటాయించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు కి కూటమి ప్రభుత్వం కి కృతజ్ఞతలు



**గుంటూరు ఆగస్టు :18 (మనం న్యూస్ ప్రతినిధి):** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఇది ఒక పండడుగల చెయ్యాలని వడ్డెరలందరికి పిలుపునిచ్చారు.గుంటూరు ఏపీ వడ్డెర కార్పొరేషన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి,సీఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం₹ఏపీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు మాట్లాడుతూ. మంగళవారం రాష్ట్రము లో ఒక పండుగ రోజు.బీసీల కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ కి,బీసీ మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు. రాష్ట్ర వడ్డెరలందరి తరుపున కూటమి ప్రభుత్వంకి కృతజ్ఞతలు తెలుపుతున్నాము.గవర్నర్ కోటాలో బీసీ మహిళా (వడ్డెర) దళావాయి రమాదేవి కి ఎమ్మెల్సీ స్థానం కేటాయించినందుకు కూటమి ప్రభుత్వంకి ధన్యవాదములు. బీసీలకు న్యాయం చేస్తానని ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీని నారా లోకేష్ నిలబెట్టుకున్నారు.భారతదేశంలో ఉన్నా రాజకీయ పార్టీలు అన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు వైపు చూస్తున్నాయి.ఒక సామాన్య కార్యకర్త కి ఎమ్మెల్సీ ఇచ్చిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది.క్యాబినెట్ లో 34% బీసీ లకు రిజర్వేషన్ కల్పించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు.రాజధాని అమరావతి కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు, అహర్నసులుగా పనిచేస్తున్నారు.

# వీరాంజనేయస్వామి దేవస్థానంలో శాస్త్రోక్తంగా శ్రావణ మాస ప్రత్యేక పూజలు



**పామర్రు ఆగస్టు 18 మనం న్యూస్:**స్థానిక ఉండ్రపూడి - పోలవరం అడ్డరోడ్డు వద్ద ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రావణ మాస పురస్కరించుకుని మంగళవారం స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర మాస మహోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఉద్దేశించిన ' అన్నదాన' కార్యక్రమాన్ని ఆలయ అధికారులు, ప్రముఖులు లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరరావు, ఈవో పి ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ, శ్రావణ మాస పూజలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లక్ష్మీప్రదమైన ఈ పవిత్ర మాసంలో ప్రారంభించిన ఈ అన్నదానంలో తొలిరోజు సుమారు 300 మంది భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలతో కూడిన శుచికరమైన భోజన వసతి కల్పించినట్లు వెల్లడించారు. ఇకపై ప్రతి మంగళవారం ఆలయానికి వచ్చే భక్తులందరికీ ఇదే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈవో స్పష్టం చేశారు.ఈ పూజా కార్యక్రమాలలో, ఆలయ చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరరావు వితరణతో తొలి రోజు అన్నదాన జరిగింది. ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు, దాతలు మరియు పామర్రు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందారు. కార్యక్రమంలో మండపాక శంకర్ బాబు తదితరులు పర్యవేక్షించారు.

# కార్మికవర్గ సమస్యలు ప్రభుత్వాలకు పట్టవా?

**గుంటూరు ధర్నాలో రావులపల్లి రవీంధ్రనాథ్**

**గుంటూరు : ఆగస్టు 18 (మనం న్యూస్ ప్రతినిధి)**: సంపద సృష్టికర్తలైన కార్మికవర్గ సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేకపోవడం శోచనీయమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంధ్రనాథ్ అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలనే నినాదంతో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో వివిధ అనుబంధ సంఘాలతో కలిసి కలెక్టరేట్ వద్ద మంగళవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు చల్లా చినఆంజనేయులు ,అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రావులపల్లి రవీంధ్రనాథ్ మాట్లాడుతూ .సుదీర్ఘకాలం కార్మికవర్గం పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కోడ్ల అమలుతో సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కార్మికవర్గం కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పని ప్రదేశాలలో మెరుగైన వసతులు ఉండవని, పనిభద్రత,ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు జరుగవని అన్నారు. ఎనిమిది గంటల పనిదినాలను 12 గంటలకు పెంచడటం జరిగిందని గుర్తుచేశారు. తక్షణమే ఈ 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకుని 29 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలైన కార్మికుల సమస్యల పరిష్కారానికి కనీసం ఐదు నిముషాలు కేటాయించకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత 12 సంవత్సరాలుగా 73 షెడ్యూల్స్లోని 50 లక్షల మంది కార్మికుల వేతన సవరణ జరుగలేదని,ఇటీవల కార్మిక శాఖ మంత్రి కూడా వేతన సవరణ త్వరితగతిన చేపట్టాలని ఆదేశించినప్పటికీ నేటికి ప్రారంభం కాకపోవడం విచారకరమని అన్నారు. వేతన సవరణ సమయంలో ప్రభుత్వం, అధికారులు కేంద్ర కార్మిక సంఘాలతో చర్చించాలని కోరారు.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో 4 లేబర్ కోడ్లపై చర్చ జరపాలని రావులపల్లి డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను సమైఖ్యపరచి భవిష్యత్తులో తీవ్ర పోరాటానికి సమాయత్తం అవుతామని హెచ్చరించారు. జూదోల సమస్యను పరిష్కరించండి:జూనియర్ డాక్టర్ల సమస్య పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రావులపల్లి రవీంధ్రనాథ్ డిమాండ్ చేశారు.పేద ప్రజల వైద్య సేవలకు ఇబ్బందులు కలుగముందే ప్రభుత్వం స్పందించి జూడోల స్టైఫండ్ను పెంపుదల చేసి వారి సమ్మెను విరమింపచేయాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వారి ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని కోరారు.పంజాబ్, ఒరిస్సా రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) మాట్లాడుతూ గతంలో మాదిరి పూర్తి స్థాయిలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న క్లైమ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, మున్సిపల్ కార్మికులపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు పీఎఫ్,ఈఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఈ-చలానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జీఓ 21,31లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకిటి అరుణ్కుమార్,నగర అధ్యక్షులు మంగా శ్రీనివాసరావులు ప్రసంగించారు.తొలుత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రావుల అంజిబాబు సభా పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో ఇష్టా జాతీయ కార్యదర్శి గని,ఏఐటీయూసీ నాయకులు జి.సురేష్ బాబు, తాడికొండ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కాబోతు ఈశ్వరరావు,జీవీ రాజు, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, తెనాలి నియోజకవర్గ కార్యదర్శి తుంగా బాలస్వామి, పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి ఆరేటి రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డేగల వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రెంటాల కుమారి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు కోటి వీరాంజనేయులు, ఏపీపీటీడీ జిల్లా అధ్యక్షులు ఎన్కి కరిముల్లా, ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.




# మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను, విమల భాను దంపతులు



**జగ్గయ్యపేట ఆగస్టు 17 మనం న్యూస్**: జగ్గయ్యపేట పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు సతీమణి నాగమణి జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, వారి సతీమణి సామినేని విమలభాను లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో సామినేని ఉదయభాను విమల భానుల సమక్షంలో నాగమణి కేకును కట్ చేయగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ , వారి సతీమణి మాజీ కౌన్సిలర్ నాగమణి దంపతులను సామినేని ఉదయభాను ,విమల భాను దంపతులు అభినందిస్తూ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు జనసేన నేతలు పాల్గొన్నారు.

# ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆకట్టు కుంటున్న అల్లి చంద్రశేఖర్ 'చేత్తి'చిత్రాలు






**జగ్గయ్యపేట ఆగస్టు 17 మనం న్యూస్** : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా జగ్గయ్యపేట కు చెందిన ప్రముఖ చిత్రకారుడు అల్లి చంద్రశేఖర్ గిసిన చిత్రాలు చూపరులను విశేషంగా ఆకట్టు ఉంటున్నాయి. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె, అలానే భారతదేశంలోమొట్టమొదటి మహిళా ఫోటోజర్నలిస్ట్ హో మై వ్యారా వాల ,ల చిత్రాలను పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు అల్లి చంద్రశేఖర్ చిత్రీకరించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె, మహిళ ఫోటో జర్నలిస్ట్ హో మై వ్యారావాలా ల చిత్రాలను ప్లాస్టిక్ పేపర్ పై పెన్సిల్ షేడ్స్ తో చిత్రీకరించారు. లూయిస్ డాగురె చిత్రాన్ని 35 ఎంఎం కలర్ నెగిటివ్ రోల్ ఫిల్ములపై మార్కర్ పెన్ను తో చిత్రీకరించారు. ఈ చిత్రాలు చూపరులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

# ప్రశ్నపత్రమే లేని పరీక్షను 'లీక్' అంటున్నారు

**ముందు ఆ పదానికి అర్థం తెలుసుకోండి అరుణ్ కుమార్**

**ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



**నందిగామ,ఆగష్టు18(మనం న్యూస్)**: ఆంధ్రప్రదేశ్ లో 15,941 మంది యువతీయువకుల జీవితాల్లో వెలుగులు నింపిన మెగా డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేస్తూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేరును వక్రీకరిస్తూ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ చేసిన చౌకబారు వ్యాఖ్యలను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు. అసలు మెగా డీఎస్సీలో ప్రశ్నపత్రమే లేదు. 42 వేల ప్రశ్నల నిల్వ నుంచి కంప్యూటర్ ప్రతి అభ్యర్థికి అక్కడికక్కడే వేరే పేపర్ తయారు చేసింది. 3,36,300 మంది రాశారు - అంటే 3,36,300 వేర్వేరు పేపర్లు. లీక్ చేయాలంటే మూడు లక్షల మ్ఫు ఆరు వేల పేపర్లు లీక్ చేయాలి. ఈ కనీస అవగాహన కూడా లేకుండా మాట్లాడటం మీ స్థాయిని తెలియజేస్తోంది. అంతేకాదు - ఆ ప్రక్రియలో ఇంటర్వ్యూ లేదు, మౌఖిక పరీక్ష లేదు. 20% టెట్, 80% కంప్యూటర్ పరీక్ష మార్కులే. సిఫారసుకు అవకాశమే లేని చోట అక్రమం ఎక్కడ దూరుతుంది? లీక్ కాని పరీక్షకు 'లీక్' అని పేరు పెట్టడం ఆరోపణ కాదు - అది తెలియనితనానికి పరాకాష్ట. 'లీకేజీ' అనే పదానికి ఈ రాష్ట్రంలో పేటెంట్ ఎవరిదో ప్రజలందరికీ తెలుసు. పదో తరగతి పరీక్షా పత్రాల చుట్టూ, డిగ్రీ ధ్రువపత్రాల చుట్టూ తిరిగిన కథలు ఎవరివో రాష్ట్రం చూసింది. ఆ చరిత్రను మోస్తున్న పార్టీలో ఉండి మీరు ఇతరులపై వ్యక్తిగత విమర్శలు చేయడం హాస్యాస్పదం. గ్రూప్-1 జవాబుపత్రాలు స్ట్రాంగ్ రూమ్ నుంచి గుంటూరు జిల్లాలోని ఒక ప్రైవేటు రిసార్ట్కు 84 రోజులపాటు తరలిపోయాయి. సిట్ పరిశీలించిన 736 ఓఎంఆర్ షీట్లలో 718లో అక్రమాలు ఉన్నాయని నివేదిక పేర్కొంది. ఇది లీక్ కాదు అరుణ్ కుమార్ - లీక్ కంటే దారుణం. లీక్ అయితే ప్రశ్నపత్రం బయటకు వెళ్తుంది. మీ హయాంలో జవాబుపత్రాలే బయటకు వెళ్లాయి.

**సీబీఐ కావాలా? మేము సిద్ధం – మీరు సిద్ధమేనా?**

డీఎస్సీపై సీబీఐ కావాలంటూ మీరే కోర్టుకు వెళ్లారు. అక్కడ ఏమైందో ఎందుకు దాస్తున్నారు? గౌరవ హైకోర్టు జోక్యానికే నిరాకరించింది - కనీసం నోటీసులు ఇవ్వడానికి కూడా. 'ప్రజాహిత వ్యాజ్యాన్ని రాజకీయాల కోసం వృథా చేయవద్దు' అని చివాట్లు పెట్టింది.148 రోజుల ప్రక్రియపై 336 కేసులు వేసినా - కోర్టు చెప్పింది ఇదే. 'క్రీడా కోటా వల్ల నష్టపోయామని ఒక్క అభ్యర్థి కూడా కోర్టుకు రాలేదు' అని కూడా స్పష్టం చేసింది. ఒక్క బాధితుడూ కోర్టు మెట్లు ఎక్కని డీఎస్సీపై సీబీఐ అడుగుతున్న మీరు - తుది జాబితా నుంచి 202 మంది ప్రతిభావంతులు మాయమైన మీ గ్రూప్-1పై ఎందుకు నోరు మెదపలేదు? మంత్రి నారా లోకేష్ 'తేదీ, సమయం, వేదిక మీరే నిర్ణయించండి' అని పలుమార్లు బహిరంగ సవాల్ విసిరారు. ఆ సమయంలో ప్రతిపక్ష బెంచీలు ఖాళీగా ఉన్నాయి.ఇప్పుడేమో అసెంబ్లీ నాలుగు రోజులే నడిపారని కొత్త పాట అందుకున్నారు. ఆ నాలుగు రోజుల్లో ఒక్కరోజైనా సభకు ఎందుకు హాజరు కాలేదు?సభ జరుగుతున్న సమయంలో మీడియా పాయింట్ వద్ద మైకుల ముందు కాలక్షేపం చేసిన మీరు ఆ నాలుగు రోజుల సమయాన్ని ఎందుకు వృథా చేసుకున్నారో ముందు ప్రజలకు జవాబు చెప్పండి. మంత్రి గారి చదువుపై, కుటుంబంపై మాట్లాడారంటే ఆధారాలు దొరకలేదని మీరే ఒప్పుకున్నట్టు. ఆధారాలున్నవాడు పత్రాలు చూపిస్తాడు లేనివాడు వ్యక్తిగత దూషణలకు దిగుతాడు. ఈ తేడా ప్రజలకు అర్థం కాదనుకోవడం మీ అమాయకత్వం మాత్రమే. ఆధారాలుంటే బయటపెట్టండి. లేదంటే కోర్టు మీకు వేసిన ప్రశ్నలకు జవాబు చెప్పండి. ధైర్యం ఉంటే సభకు వచ్చి చర్చకు నిలబడండి. ఇలాంటి తీరును వ్యతిరేకించే ప్రజలు ఇప్పటికే మీకు గుణపాఠం నేర్పారు - ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. ఇదే ధోరణి కొనసాగితే భవిష్యత్తులో ప్రజల్లో స్థానమే మిగలదని హెచ్చరిస్తున్నాము అని ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు.

# దేశంలో ఉండి దేశాన్ని వెన్నుపోటు పొడిచేవారిని నమ్మవద్దు



**నందిగామ,ఆగష్టు18(మనం న్యూస్):** మేధావులమంటూ ఓట్ల కోసం కొంతమందిని సంతృప్తి పరుస్తూ దేశాన్ని అమ్ముదాం అనుకునేవాళ్ళు అధికారం కోసం దేశాన్ని అస్థిరపాలు చేసి అభివృద్ధి చెందకుండా చేసేవాళ్లు దేశంలో ప్రజల మధ్య అంతర్గత విభేదాలు సృష్టించే వాళ్ళు, ఉత్తరాది, దక్షిణాది అంటూ అని తెలివి మాటలు మాట్లాడేవాళ్లు పక్క దేశాల వద్ద డబ్బులు తీసుకొని ప్రజల గురించి ఆలోచించకుండా బొద్దింకల గురించి ఆలోచించే వాళ్ళు ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలో ఉండి దేశం తిండి తింటూ దేశానికి చదపురుగుల్లాగా పట్టి దేశాన్ని నాశనం జేసేటువంటి వాళ్లే ధిమాక్ నక్సల్స్,అర్బన్ నక్సల్స్, అతి తెలివి నక్సల్స్ కాబట్టి వీళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలకు మోడీ పిలుపు ఇచ్చారు దేశానికి పట్టిన చెదపురుగులను ఈ విధంగా వూడ్చకపోతే భవిష్యత్ తరాలకు నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 81వ వర్ధంతి



**నందిగామ,ఆగష్టు18(మనం న్యూస్):** నందిగామ శాఖ గ్రంధాలయం నందు స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 81వ వర్ధంతిని ఈరోజు ఘనంగా నిర్వహించారు.గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23న ఒరిస్సాలోని కటక్ లో జానకి నాథ్ బోస్, ప్రభావతి దేవి దంపతులకు జన్మించినారని, సుభాష్ చంద్రబోస్ చదువులో చాలా చురుకుగా ఉండేవాడని 15 సంవత్సరాలు వయసులోనే చాలా పుస్తకాలు చదివినారని, ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ 1920 లో బ్రిటన్ లో ఎగ్జామ్ రాసినారు ఆ ఎగ్జామ్ లో సుభాష్ చంద్రబోస్ కు నాలుగవ ర్యాంకు వచ్చినది, సివిల్ సర్వీసెస్ లో జాయినింగ్ అయ్యి, తమ దేశం బానిసగా ఉంటే నేను బ్రిటిషర్స్ కి సర్వీస్ చేయలేనని, 1921 ఏప్రిల్ లో ఇండియన్ సివిల్ సర్వీసెస్ కు రాజీనామా చేసి, భారత స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని యువజన కాంగ్రెస్ ఏ భాగానికి చురుకుగా పని చేసినారు.. 1945 ఆగస్టు 18న తైవాన్ లో జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించినారని వారికి ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు చెరుకూరి నరసరావు, పుల్లపాటి సాంబశివరావు, కోటేశ్వరరావు, మస్తాన్, విద్యార్థులు పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పుష్పాలా అర్పించి నివాళులర్పించినారు.

# గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో రైతుల క్షేత్ర పరిశోధన




**గరికపాడు,ఆగష్టు18(మనం న్యూస్):**నందిగామ మరియు కంచికచర్ల మండలాలకు చెందిన పలువురు రైతులు గరికపాడులోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని (కేవికే) సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న వివిధ పంటల క్షేత్ర పరిశోధనలు, ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రంలోని శాస్త్రవేత్తలు రైతులతో సమావేశమై, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగు చేయాల్సిన పంటలు, విత్తన ఎంపిక, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పోషక యాజమాన్యం, నీటి యాజమాన్యం మరియు చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు.ప్రత్యేకంగా ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని, రైతులు పంటలను ఎంపిక చేసుకునే విధానం, తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన రకాలు మరియు పంటల సాగులో పాటించాల్సిన ముఖ్యమైన యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులతో విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఐ.కె. శ్రీనివాస్ గారు, నందిగామ మరియు కంచికచర్ల మండల వ్యవసాయ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ సర్-2026 ప్రక్రియ వేగవంతం చేయాలి



**▸▸ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ, ఆగష్టు, 18,(మనం న్యూస్):** స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ సర్-2026 ప్రక్రియ వేగవంతం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారితో కమిషనర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల తూర్పు పశ్చిమ మరియు సెంట్రల్ నియోజకవర్గాలలో నోటీసుల జారీ మరియు హియరింగ్ ల స్థితిగతులను తెలుసుకున్నారు. 80-విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని మొత్తం 48,568 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 869 హియరింగలు పూర్తి చేశారు అని తెలిపారు. 79-విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 51,873 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 3,787 హియరింగ్స్ పూర్తయింది. అదేవిధంగా 81-విజయవాడ ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 36,856 నోటీసులు జనరేట్ చేసి, ఇప్పటివరకు 6,140 హియరింగ్స్ పూర్తయ్యాయి. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరుకు అవకాశం కల్పిస్తూ, నోటీసుల పంపిణీ, విచారణలు, ధృవీకరణ మరియు తదుపరి ప్రక్రియలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. పెండింగ్లో ఉన్న నోటీసులు, విచారణలను వేగంగా పూర్తి చేసి ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం. పేర్కొన్నారు. ప్రజలు కూడా తమకు నోటీసులు అందిన వెంటనే ఆ నోటీసులో ఉన్న తేదీ, సమయం మరియు కార్యాలయమునకు ప్రజలు హాజరయ్యి నోటీసులో ఉన్న 11 పత్రాలలో ఒక పత్రం ని సమర్పించి వారి ఓటుని పరిరక్షించుకోవాలని కోరారు.

# నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్ల సహకారం ఎంతో అవసరం

**▸▸ విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ,ఆగస్టు, 18,(మనం న్యూస్):**నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్ల సహకారం ఎంతో అవసరం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్లో కాంట్రాక్టర్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేందుకు నగరపాలక సంస్థ కాంట్రాక్టర్లకు సుమారు రూ.50 కోట్ల నిధులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నగర అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికావడానికి కాంట్రాక్టర్ల సహకారం ఎంతో అవసరమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు అందించేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నగర అభివృద్ధికి సంబంధించి కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా కమిషనర్ అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విజయవాడను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ ధ్యానచంద్ర కోరారు.

# డీఎస్సీ పై చర్చించే దమ్ము లేక...అసత్య ఆరోపణలు



**▸▸ ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్**

**వెలగపూడి / అసెంబ్లీ,ఆగష్టు18(మనం న్యూస్):**డీఎస్సీ పై చర్చించే దమ్ము లేక... మంత్రి అచ్చెన్నాయుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని అరుణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పై అచ్చెన్నాయుడు అసభ్యకరంగా మాట్లాడారు. బూతులు సంబోధిస్తూ అవమాన పరిచారు... డీఎస్సీ పై చర్చ జరగకుండా అధికార పార్టీ బూతులు మాట్లాడుతుంది ... బొత్సను ఉద్దేశించి మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు సిగ్గుచేటు... డీఎస్సీ అక్రమాలపై విచారణ చేపట్టాలని కోరితే... కళ్ళు మూసుకుపోయి అసభ్య పదజాలంతో దూషించారు .వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయంలో 2.5 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం... కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో - ఎవరికి ఇచ్చారో లెక్క చెప్పాలి !!... ఇవన్నీ మాట్లాడే ధైర్యం లేక... అచ్చెన్నాయుడు తో బూతులు మాట్లాడిస్తున్నారు.

# విద్యాశాఖ మంత్రి లోకేష్... 'లీకేష్' గా పేరుగాంచారు

**▸▸ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్**



**వెలగపూడి,ఆగష్టు18(మనం న్యూస్):** శాసనమండలి లో డీఎస్సీ అక్రమాలు, అవకతవకల పై చర్చిద్దామంటే... 'చంద్రబాబు ప్రభుత్వం - లీకేష్'... భయపడి పారిపోతున్నారు ... చర్చకు వచ్చే దమ్ము లీకేష్ కు లేదు. సత్యం రామలింగరాజు డబ్బులతో స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ లో మేనేజ్ మెంట్ కోటా లో చదువుకున్న లోకేష్ ఇప్పుడు విద్యాశాఖ మంత్రి గా మేనేజ్మెంట్ కోటా లో డబ్బులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్నాడు. ఇక్కడ 'లీకేష్' మేనేజ్మెంట్ కోటా నడుస్తుంది.మెగా డీఎస్సీ స్కాం పై సిబీఐ విచారణ జరపాలని మేము డిమాండ్ చేస్తుంటే ఇప్పుడు కొత్తగా ఏపీపీఎస్సీ లో స్కామ్ జరిగిందని లీకేష్ అండ్ టీం ఆరోపిస్తున్నారు.. దేని మీద అయినా సరే చర్చకు సిద్ధం. లీకేష్ కు దమ్ముంటే డీఎస్సీ స్కాంపై - ఏపీపీఎస్సీపై కూడా సిబిఐ విచారణ చేయించాలి. నిన్న శాసనసభలో విద్యా శాఖ మంత్రి లీకేష్ మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటాలో ఎగ్జామ్ పెట్టలేదని ఒకసారి - గత ప్రభుత్వంలో కూడా ఎగ్జామ్ లేదని ఒకసారి - ఇప్పుడు ఎగ్జామ్ రాయాలి అని జీవో ఇచ్చామని ఒకసారి... పలు విధాలుగా మాట్లాడి... తన అసమర్థతను, అవగాహన లేమి ని నిరూపించుకున్నారు... ఎగ్జామ్ లేకుండా బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుకు ఉద్యోగం ఇచ్చామని సమాధానం చెబుతున్నాడు.విద్యాశాఖ మంత్రిగా లీకేష్ విఫలమయ్యాడు. వరస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు కు లీకేష్ ఎంపిక అవుతాడు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాల మూతపడుతున్నాయి. కేంద్ర గణాంకాల్లో విద్యాభివృద్ధి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానం కిందకు దిగజారింది.. మొన్న కేంద్రం ప్రకటించిన హోం శాఖ గణాంకాల్లో ఏపీ చివరి స్థానంలో నిలిచింది. చివరకు 4 రోజులే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి చేతులు దులుపుకునేందుకు ప్రభుత్వం ఆలోచన చేసింది... ప్రజా సమస్యలపై - ప్రభుత్వం చేస్తున్న స్కాములు - అవకతవకల పై చర్చిద్దాం అంటే... లీకేష్ అండ్ టీం మంత్రులు ముందుకు రావడం లేదు.

# నందిగామ మండల పరిధిలో గల పోలింగ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ

**▸▸ ఎంపిడివో.ప్రసాదరావు**

**నందిగామ,ఆగష్టు18(మనం న్యూస్):**మంగళవారం నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి యస్ హెచ్ వి యం. ప్రసాదరావు.రంగా వారు గ్రామ పంచాయతీ ఎన్నికలు 2026 లో భాగముగా మంగళవారం రోజున నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి యస్ హెచ్ వి యం. ప్రసాదరావు. గ్రామ పంచాయతీ ఎన్నికలు 2026 లో భాగముగా నందిగామ మండల పరిధిలో గల రాఘవాపురం గ్రామములో గల పోలింగ్ స్టేషన్లను ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పంచాయతీలు మరియు సచివాలయం, పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బందితో కలసి తనిఖీ చేసినారు. ఈ కార్యక్రమంలో వి యస్ హెచ్ వి యం. ప్రసాదరావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, నందిగామ మండలము, యన్ టి ఆర్, జిల్లా ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పంచాయతీలు మరియు సచివాలయంల వారు మరియు పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బందితో కలసి తనిఖీ చేచినారు.

